# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెబుతాం



భూములను దొచుకునేందుకే ధరణి పోర్టల్‌ను తొలగిస్తామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ధరణిని తొలగిస్తే గ్రామాల్లో భూ సమస్యలు పునరావృతమవుతాయి. మళ్లీ గొడవలు, పంచాయితీలు పెరుగుతాయి. కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి వస్తుంది. రైతులు ప్రశాంతంగా ఉండటం కాంగ్రెస్ నాయకులకు ఇష్టం లేనట్లుంది. ధరణిని తొలగిస్తామన్న కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెబుతాం. సీఎం కేసీఆర్ వెంటే రైతన్నలు ఉంటారు. అన్నదాతల అభ్యున్నతి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుంది.

**– సోమ్‌శేఖర్‌రెడ్డి దేశ్‌ముఖ్ జీవిన్గ, బషీరాబాద్**

## రైతులను పీడించాలని చూస్తున్నది..



బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులకు మేలు కలుగుతుంది. రైతులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలు తప్పాయి. కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తే ధరణిని తీసేసి భూమాతను తెస్తామని చెబుతున్నారు. ఇలా చేస్తే మళ్లీ గతంలో లాగా రైతులకు కష్టాలు మొదలైతవి. రైతులకు మంచి చేసే ఏ పనులను కూడా కాంగ్రెస్ పార్టీ ఇష్టపడడం లేదు. పాతకాలం నాటి పట్వారీ వ్యవస్థను తెచ్చి రైతులను పీడిపించాలని చూస్తున్నది. ధరణితో మండల కేంద్రాల్లోనే క్షణాల్లో భూముల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. భూములకు రక్షణ కూడా ఉంది. ఇంత మంచి పోర్టల్‌ను తీసుకొచ్చిన సీఎం సార్‌కే అన్నదాతల మద్దతు ఉంటుంది.

**–శేరి నారాయణరెడ్డి, చౌదర్‌పల్లి, బొంరాస్‌పేట మండలం.**

# కౌలు చట్టంతో..

## ధరణితోనే భూములు భద్రం



# రైతుబంధుకు మంగళం

### బీఆర్ఎస్ మళ్లీ రావాలి.. ధరణి ఉండాలంటున్న అన్నదాతలు

వికారాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమల్లోకి తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులకు పారదర్శక సేవలందుతున్నాయి. ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా సేవలందుతున్న ధరణి పోర్టల్‌పై కాంగ్రెస్ నాయకులు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని చేస్తున్న ప్రకటనలపై జిల్లా రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. కౌలు చట్టాన్ని తెచ్చి రైతుకు కౌలుదారుకు మధ్య ఒప్పందం చేయిస్తామని కాంగ్రెస్సోళ్లు చెబుతుండడం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అనేక రూపాల్లో నష్టాలను చవిచూడాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తన యాజమాన్య హక్కుకే ఎసరు వస్తుందనే భయంతో ఏ ఒక్క రైతు కూడా తనకున్న భూమిని కౌలుకు ఇచ్చేందుకు ముందుకు రాక కౌలుదారుల బతుకులు ఆగమాగయ్యే పరిస్థితి రానున్నది. అంతే కాకుండా కౌలుదారు చట్టంతో రైతుబంధు కూడా రద్దయ్యే ప్రమాదమున్నది. 'ధరణి'ని తీసేసి 'భూమాత' పోర్టల్‌ను తీసుకొస్తే భూ సమస్యల కథ మళ్లీ మొదటికి వస్తుందని రైతులు పేర్కొంటున్నా రు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని, ధరణి పోర్టల్‌ను కొనసాగించాలని రైతాంగం కోరుకుంటున్నది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను డిపాజిట్లు రాకుండా ఓడిస్తామని స్పష్టం చేస్తున్నారు.

## మళ్లీ పటేల్, పట్వారీలొద్దు..



కాంగ్రెసోళ్లు ధరణిని తీసేస్తామంటున్నారు. ధరణి వచ్చిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు సులభంగా అవుతున్నాయి. రైతులకు సర్కారు ఆఫీసుల చుట్టూ తిరగడం తప్పింది. ధరణిని రద్దు చేస్తే రైతులు చాలా ఇబ్బంది పడుతారు. ప్రతిరోజూ రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిందే. అందుకే కేసీఆర్ సార్ రైతులు కష్టాలను గమనించి ధరణీని తీసుకొచ్చారు. మళ్లీ కాంగ్రెస్ సర్కారు వస్తే రైతుల తిప్పలు షురు అవుతాయి. పటేల్, పట్వారీల కాలం వద్దు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణియే ఉండాలంటే మళ్లీ సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి.

**-వెంకట్ రెడ్డి, గ్రామం జక్కెపల్లి, మండలం యాలాల**

## కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేది లేదు..



గతంలో రైతులు ధరణి లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడ్డారు. తల్లిదండ్రుల నుంచి వచ్చే భూమిని సైతం వాళ్ల పేరున మార్చేందుకు ఎన్నా పైరవీలు చేయాల్సి వచ్చేది. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణితో సులువుగా పట్టా చేసుకుంటున్నాం. ఎవరికీ పైసా ఇవ్వకుండానే నేరుగా భూమి హక్కులు పొందుతున్నాం. ధరణితో మనభూమిపై హక్కులు మనకే ఉండడం అనేది కేసీఆర్ ఆలోచన. కానీ కాంగ్రెస్ ధరణిని తొలగిస్తామని చెప్పడం సిగ్గుచేటు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనేకదా. రైతులందరూ సీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించుకోవాలి.

**- అలీమోద్దీన్, పెద్దాపూర్, మర్పల్లి**

## మళ్లీ దళారుల రాజ్యం వస్తుంది



ధరణి వచ్చిన తర్వాత దళారుల ప్రమేయం తగ్గిపోయింది. గతంలో కార్యాలయాల చుట్టూ చెప్పురిగేలా తిరిగాం. దళారులు చెప్పినట్లే అధికారులు వినేవారు. ధరణి వచ్చిన తర్వాత రైతులు నేరుగా అధికారులను కలిసి పనులు చేయించుకుంటున్నారు. భూములు భద్రంగా ఉన్నాయి. ఎవరికి పడితే వారికి రిజిస్ట్రేషన్ చేసేందుకు వీలు లేదు. కాంగ్రెస్ హయాంలో ఒకరి భూమిని తెలియకుండానే మరొకరికి రిజిస్ట్రేషన్లు జరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. రైతుల బాగుకు కృషి చేస్తున్న కేసీఆర్‌కే నా మద్దతు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికే నా ఓటు

**-బాలన్న, పాతూరు, వికారాబాద్**

## పాత పద్ధతి మాకు వద్దేవద్దు..



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పైరవీకారులు పెరుగుతారు. అందుకోసమే రైతులను నిండా ముంచాలనే పటేల్, పట్వారీ వ్యవస్థను ముందుకు తెస్తున్నారు. ధరణిని బంగాళాఖాతంలో పడేస్తానంటున్న వాళ్లు తెలంగాణను ఏం ఉద్ధరిస్తరు. రైతుల కోసమే కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తెచ్చారు. గ్రామస్థాయిలో రైతుల భూములను ఇష్టం వచ్చినట్లు మార్చే పాతరాత పద్ధతి మాకు వద్దు. రైతులమంతా కేసీఆర్ సార్ తెచ్చిన ధరణి పద్ధతిలోనే నడుద్దాం. కాంగ్రెస్‌ను ఈ ఎన్నికల్లో ఓడిస్తాం. **- ఖదీర్, చిట్టిగిద్ద రైల్వేస్టేషన్, నవాబుపేట**

## కాంగ్రెస్ వచ్చుడొద్దు.. ధరణి తీసుడొద్దు



ధరణి వచ్చిన తర్వాతే రిజిస్ట్రేషన్లు సులువుగా అవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే పొద్దున్నే పోయి బ్యాంకులో చలాను తీసుకుని, గంటల తరబడి పడిగాపులు పడేవాళ్లం. పని కాకపోతే తిరిగి ఇంటికి వచ్చే సరికి రాత్రయ్యేది. మరుసటి రోజు మళ్లీ పోవాల్సి వచ్చేది. ఇలా చాలా ఇబ్బంది పడ్డాం. ధరణి వచ్చిన తరువాత మండలంలోనే ఎలాంటి ఇబ్బంది లేకుండా సమయానికి రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఖర్చు కూడా తక్కువే, సమయం కూడా ఆదా అవుతున్నది. ఇలాంటి ధరణి తీసేస్తే రైతులు అరిగోస పడుతారు. అందుకే కాంగ్రెస్ వచ్చుడొద్దు, ధరణి తీసుడొద్దు. రైతులమంతా కేసీఆర్ వెంటే ఉంటాం.

**-ర్యాకం రాజు, రైతు, కంచన్‌పల్లి, మహ్మదాబాద్**

## కాంగ్రెసోళ్లను నమ్మితే రైతులు ఆగమే



ధరణిని రద్దు చేసి పాత రెవెన్యూ వ్యవస్థను తీసుకొస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం చూస్తుంటే పటేల్, పట్వారీలు మళ్లీ వస్తే రైతులకు గోస మొదలైనట్లే. రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించే సీఎం కేసీఆర్ ధరణిని తీసుకొచ్చి భూసమస్యలను పరిష్కరించారు. నేరుగా రైతులకు రైతుబంధు పెట్టుబడి సాయం అందుతుంటే కాంగ్రెస్ వారికి మింగుడుపడడం లేదు. వారి హయాంలో భూములు సమస్యలు పరిష్కరించుకునేందుకు చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిప్పుకున్నారు. కాంగ్రెసోళ్లను నమ్మితే రైతులు ఇబ్బందులు పడాల్సిందే. ధరణి పోర్టల్‌ను తీసేస్తమంటున్న కాంగ్రెస్‌ను రైతులంతా ఏకమై బంగాళాఖాతంలో కలపాలి. రైతుల బాగుకు కృషి చేస్తున్న సీఎంకే నా ఓటు.

**- నర్సింహులు మైలారం, ధారూరు**